క్లుప్తంగా

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కేకేరెడ్డి, మాణిక్యారెడ్డి, సంపత్, శారద, నీలిమ, నరేంద్ర, శేషు, తదితరులు పాల్గొన్నారు.

కోతులను అడవులకు తరలించాలి



ఉండవెల్లి: మండల కేంద్రంలో కోతులు అధిక సంఖ్యలో ఉన్నాయని వాటికి అడవులకు తరలించాలని సర్పంచు రేఖ, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కోతులు ఇంట్లోకి ప్రవేశిస్తున్నాయని చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, నవీన్, సతీష్, గంగాధర్ గౌడ్, మల్లికార్జునయ్య, కర్ణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామన్ గౌడ్, భీముడు, ఫణిభూషన్, తిక్కన్న, రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బోయ బాలకృష్ణమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం సభ్యులు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సేవాదళం సభ్యులు, గ్రామస్తులు రాముడు, సాయిబాబ, రఘు, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



అయిజ: పట్టణ సమీపంలోని కర్నూలు రోడ్డు పక్కన రెడ్డి ఇంజినీరింగ్, ఐరన్ దుకాణ యజమాని పోతుల నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాలనరసింహులు, సింగిల్‌విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ కమిటీ మెంబర్ జమాలుద్దీన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన దేవన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అబ్రహం, యువజన నాయకుడు కిశోర్ బుధవారం వల్లూరు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

శాంతినగర్: ఈ నెల 10 శుక్రవారం వడ్డేపల్లి మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రజిత అధ్యక్షతన నిర్వహిస్తునట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రాఘవ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తునట్లు పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ధరూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వెంకటన్న కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న జోగులాంబ గద్వాల జిలా కేంద్రంలోని బాంకెట్ హాల్‌లో మహాసభలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.



గద్వాల ఎస్టీయూ యూనియన్ ఆధ్వర్యంలో ..



మల్దకల్‌లో మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో



ధరూరులో మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన పాఠశాల యాజమాన్యం

మహిళలకు ప్రభుత్వం పెద్దపీట

అయిజ: రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట అంతర్జాతీయ మహిళల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు, పొదుపు సంఘాల మహిళలు, ప్రభుత్వ మహిళ ఉద్యోగులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, ఏఈ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల: మండలంలోని పీజేపీ క్యాంపులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీజేపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలకు ఎంఈఓ సురేష్, ఎస్టీయూ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సోమసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య హాజరయ్యారు. అదేవిధంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి కేక్‌కట్ చేశారు.

మల్దకల్: మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించారు.

ధరూరు: మండల కేంద్రంలోని లక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానించారు. సమాజంలో మహిళ ప్రాముఖ్యతను కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి వివరించారు.

అలంపూర్: పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో సామాజిక సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ప్రజా నాట్యమండలి కళాకారుడు ఆశన్న మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభ్యుదయ, సామాజిక అంశాలపై పాటలు పాడి అంలరింపజేశారు. విద్యార్థులు వివిధ సంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

గట్టు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద హాజరయ్యారు.

మల్దకల్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని వైఎస్ఆర్ టీపీ గద్వాల అసెంబ్లీ కోఆర్డినేటర్ అతికూర్ రహమాన్ ప్రారంభించారు.

శాంతినగర్: శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ డా.పోషయ్య శాలువాలతో సన్మానించారు. యంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐకేపీ భవనం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో చట్టాలపై అవగాహన కల్పించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక సేవ చేసే మహిళలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి సన్మానించారు. ఇటిక్యాల మండలంలోని చాగాపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా రైతులను సన్మానించారు.

గద్వాల రూరల్: జిల్లా కేంద్రంలోని డీపీఆర్‌వో కార్యాలయంలో అధికారిణి చెన్నమ్మ కేక్ కట్ చేశారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయం ఆవరణలో గ్రామాలయ సంస్థ ఆధ్వర్యంలో మహిళలను సర్పంచ్ రేఖ, గ్రామాలయ సంస్థ ఎంఈ రామచంద్రన్‌లు సన్మానించారు.



అయిజలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం



అలంపూర్‌లో ..



శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో..



ఉండవెల్లిలో..



ఇటిక్యాల మండలంలోని చాగాపురంలో మహిళా రైతులను సన్మానిస్తున్న అధికారులు



డీపీఆర్‌వో కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో..



మల్దకల్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రంను ప్రారంభిస్తున్న అతికూర్ రహమాన్

పోలింగ్ కేంద్రాలలో వసతుల పరిశీలన

ఉండవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్‌అండ్ బీ డీఈ కిరణ్ కుమార్ పరిశీలించారు. బుధవారం మండల కేంద్రంలో పాఠశాలలో ఈ నెల 13 న నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ డీఈ కిరణ్ కుమార్ పరిశీలించారు. గదులలో విద్యుత్ కనెక్షన్‌లు, బెంచీలు, వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రప్ప, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి, వీఆర్ఏలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవపాడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆర్‌అండ్‌బీ డీఈ కిరణ్ కుమార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహిస్తునట్లు ఇందులో భాగంగా కేంద్రాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తునట్లు పేర్కొన్నారు. అనంతరం గదులను, తాగునీటిని పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చలో కరీంనగర్‌ను విజయవంతం చేయండి

పెబ్బేరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్‌బగేల్ వస్తున్నారని, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో సభకు బయలుదేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు

కొత్తకోట రూరల్: ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దమందడి ఎంపీడీఓ అఫ్జల్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండలంలోని దొడగుంటపల్లి, అనకాపల్లితండా, పెద్ద మందడి, జంగమాయపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించడంతో పాటు హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఎండల తీవ్రత ఉండటంతో నర్సరీలోని మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు పూటల నీళ్లు పట్టాలని ఆదేశించారు.

కంచిరావుపల్లిలో రక్తదాన శిబిరం



పెబ్బేరు: మండలంలో కంచిరావుపల్లిలో బుధవారం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి విజయకుమార్ శర్మ (తెలుగు భాష పండితులు) మూడో వర్ధంతిని పురస్కరించుకొని రక్తదానం చేయడంతో పాటు గురువుకు దక్కాల్సిన గౌరవం దక్కిందని సంతోషపడ్డారు. అలాగే 2006 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు గ్రామ యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్, విజయకుమార్‌శర్మ, కుటుంబ సభ్యులు, సతీమణి హేమలత, కూతురు కావ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చల్లాను కలిసిన నాయకులు

అలంపూర్: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డిని సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే చల్లా నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చల్లాను కలిసిన వారిలో పరమేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గౌతం రెడ్డి, రఘురెడ్డి, విజయ్, రవి, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శాంతినగర్: బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డిని వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య చల్లాకు బొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. చల్లాను కలిసిన వారిలో విష్ణువర్ధన్‌రెడ్డి, గిడ్డయ్య, వేణురెడ్డి ఉన్నారు.

రాజోళి: అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామి రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై ఎంపీపీ మరియమ్మ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం సత్తా చల్లాకు ఉందన్నారు. కార్యక్రమంలో నతానియేల్, అలెగ్జాండర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఉచిత విద్య, వైద్యం అందించాలి

గట్టు: పేదలందరికి ఉచితంగా విద్యతో పాటుగా వైద్యం అందించాలని సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ కోరారు. సమితి ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్యయాత్ర బుధవారం బల్గెర, మాచర్లలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరుతూ గతేడాది నవంబర్ 22న యాత్ర ప్రారంభించామని ఏప్రిల్ 12 వరకు 159 రోజుల పాటు యాత్ర కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ 20న హైదరాబాదులోని ఇందిరాపార్కు, మే 20న ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర మహాగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాచర్లలో మాట్లాడుతున్న సిద్దార్థ

అప్పుచేసి అన్నం పెడుతూ..

- మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందని బిల్లులు
- నాలుగు నెలలుగా మంజూరు కాని నిధులు

మానవపాడు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, డ్రాపౌట్ తగ్గించేందుకు మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఏజెన్సీలను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నాలుగు నెలల నుంచి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నిధులు మంజూరు కాక పోవడంతో అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు అన్నం చేసేందుకు అప్పులు చేసి వడ్డించాల్సిన దుస్థితి ఏర్పడింది. కార్మికులకు సకాలంలో బిల్లులు అందక అధిక వడ్డీలు కట్టక సతమతమవుతున్నారు. నవంబర్ నెల నుంచి నేటి వరకు మధ్యాహ్న భోజన నిర్వాహకుల జీతాలు ఇవ్వలేదని వాపోతున్నారు.

ఒక్కో విద్యార్థిపై ఖర్చు ఇలా..

అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 124 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 226 ఉండగా ఇందులో 125 ప్రాథమిక, 52 ప్రాథమికోన్నత, 49 జెడ్పీ పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 29265 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి రోజు మధ్యాహ్న భోజనం చేసేందుకు దాదాపు 245 మంది నిర్వాహకులు పని చేస్తున్నారు. ఒక్కొక్కరికి ప్రభుత్వం ప్రతి నెల వేతనంగా రూ.1000 చెల్లిస్తోంది. భోజనానికి అవసరమైన బిల్లులను తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విడుదల చేస్తోంది. ఒకటి తరగతి నుంచి ఐదోతరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 4.97, ఆరోతరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ. 7.45, తొమ్మిదో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.9.45 ఇందులో ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలి. అయితే ఒక్కో గుడ్డుకు ప్రభుత్వం రూ. 5 చెల్లిస్తోంది.

నిర్వాహకులకు అప్పుల భారం

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు రాక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే అందిస్తోంది. మిగితా నిత్యావసరాలను భోజన నిర్వహకులు కిరాణా దుకాణాల నుంచి అరువుగా తెస్తున్నారు. వందమంది ఉన్న ఓ పాఠశాలలో రోజూ దాదాపు రూ. 750 నుంచి రూ. 1000 వరకు ఖర్చు అవుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒకనెలలో కనీసం రూ. 20వేల నుంచి రూ.25వేలు వరకు భరించాల్సి వస్తోంది. ఇలా ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు ఒక్కో నిర్వహకులపై రూ. 50వేలు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మానవపాడులో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ సరిత(ఫైల్)

నవంబర్ నుంచి జీతాలు లేవు



నవంబర్ నెల నుంచి జీతాలు రావడం లేదు. మాకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులు పెంచలేదు. ఒక్కో కోడిగుడ్డు రూ.6 వరకు కొనుగోలు చేస్తున్నాం. ప్రభుత్వం రూ.5లు మాత్రమే చెల్లిస్తోంది. పెంచిన జీతం రూ. 3వేలు అమలు చేయాలి.

– జగ్గుల గిడ్డమ్మ, పీఎస్ మానవపాడు

సమస్యలు పరిష్కరించాలి



పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కరించాలి. మధ్యాహ్న భోజ వర్కర్లకు ప్రతినెలా రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలి. క్రమం తప్పకుండా బిల్లులు విడుదల చేయాలి. ప్రసుత్తం రెండు నెలలుగా బిల్లులు రావడం లేదు.

– నాగేశ్వరమ్మ చిన్నపోతులపాడు

నివేదికలు పంపించాం

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు త్వరలో నిధులు విడుదల అవుతాయి. నవంబర్ నెల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలంటూ ప్రభుత్వానికి నివేదికలను పంపించాం. నిధులు రాగానే మధ్యాహ్న భోజన నిర్వాహకుల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేస్తాం. నిధులు మంజూరులో ఆలస్యం అయ్యింది వాస్తవమే.

– సిరాజుద్దీన్, డీఈఓ, జోగులాంబ గద్వాల

క్రీడలతోనే మానసికోల్లాసం



కొత్తకోట రూరల్: అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పెద్ద మందడి మండలం అమ్మపల్లి జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ పోటీల్లో 32 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో అడ్డాకుల, అమ్మపల్లి జట్లు పోటీ పడ్డాయి. హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో విజేతగా అడ్డాకుల నిలవగా, అమ్మపల్లి జట్టు రన్నర్‌గా స్థానం దక్కించుకుంది. రన్నర్‌గా నిలిచిన అమ్మపల్లి జట్టుకు రూ.10వేల నగదును నిర్వాహకులు అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com